# ధర్మభూత జ్ఞానము

## ధర్మభూత జ్ఞాన - లక్షణము

- ✓ స్వయం ప్రకాశము
- ✓ అచేతన ద్రవ్యము
- ✓ సవిషయము
- ✓ ప్రభవలె ద్రవ్యమును గుణమునుగూడ విభు పదార్థము
- ✓ అర్థప్రకాశమగు బుద్ధి

## ధర్మభూత జ్ఞానము

**ఈశ్వర/నిత్యులు**

- ✓ ఎల్లపుడును నిత్యము/విభువు

**బద్ధులు**

- ✓ అచ్ఛాదికము

**ముక్తులు**

- ✓ పూర్వము తిరోహితము, పిమ్మట ఆవిర్భూతమగును

## జ్ఞానము

- ✓ జ్ఞానము నిత్యము.
- ✓ సంకోచ వికాసము కలది ( జ్ఞానము కలిగెను/పోయెను అను అవస్థ, పాము చుట్టుకొనియుండుట/ సాగియుండుట)
- ✓ జ్ఞానము ఇంద్రియములద్వారా స్రవించి పదార్థములతో (విషయములతో) గలియును
- ✓ ద్రవ్యలక్షణముకలది కావున ద్రవ్యము, గుణ లక్షణము కలది కావున గుణము అగును
- ✓ జ్ఞానము గుణమయినను ద్రవ్యముకూడనగును గావున దానికి ప్రసారక్రియ విరుద్ధము కాదు
- ✓ జ్ఞానము స్వయంప్రమాణము (ఘటము ఉన్నది అను జ్ఞానమున ఘటము ఉండుటయే ప్రామాణ్యము)
- ✓ జ్ఞానము స్వయం ప్రకాశము
- ✓ ఏక విషయమును అవిచ్ఛిన్నమగు జ్ఞానము ధారావాహికము అందురు
- ✓ జ్ఞానము అభివ్యక్తమును అనభివ్యక్తమును జాగ్రత్సుషుప్తలయందుగనే కాని ఎన్నడును నశింపదు
- ✓ జ్ఞానము స్వాశ్రయమును విడిచి ఇతరస్థలమునందు (విషయభూత పదార్థములందు) వర్తించుటయు ప్రభవలెనే ఉపపన్నమేయగును

## జ్ఞానము

- ✓ జ్ఞానము, మతి,ప్రజ్ఞ, సంవిత్తు, ధిషణ, ధీ, మనీష, శేముషి, మేధ, బుద్ధి పర్యాయ పదాలు
- ✓ ఉపాధిభేదమువలన సుఖము,దుఃఖము, ఇచ్ఛ,ద్వేషము, ప్రయత్నము అను రూపములతోనుండును
- ✓ కామము, సంకల్పము, విచికిత్స, శ్రద్ధ, అశ్రద్ధ, ధృతి,అదృతి, హ్రీ,ధీ, భయము అన్నియు మనస్సే
- ✓ జ్ఞానము మనస్సహకారి అగుటచే జ్ఞానమును మనస్సుఅనుట ఔపచారికము

## ధర్మభూతజ్ఞాన – అవస్థావిశేషములు (అనంతములైన జీవగుణములు)

| ప్రత్యక్షము | అనుమానము | ఆగమము | స్మృతి | సంశయము | విపర్యయము | భ్రమము | వివేకము |
|---|---|---|---|---|---|---|---|
| వ్యవసాయము | మోహము | రాగము | ద్వేషము | మదము | మాత్సర్యము | ధైర్యము | చాపల్యము |
| దంభము | లోభము | క్రోధము | దర్పము | స్తంభము | ద్రోహము | అభినివేశము | నిర్వేదము |
| ఆనందము | సుమతి | దుర్మతి | సుప్రీతి | తుష్టి | ఉన్నతి | శాంతి | విరక్తి |
| రతి | మైత్రి | దయ | లజ్జ | తితీక్ష | విచారము | జిగీష | ముదిత |
| క్షమ | చికీర్ష | జుగుప్స | భావన | కుహన | అసూయ | జిఘాంస | తృష్ణ |
| దురాశ | వాసన | చర్చ | శ్రద్ధ | భక్తి | ప్రపత్తి | సుముక్ష | |

## జ్ఞానము

**స్వరూపము**

ధర్మిభూతజ్ఞానము

దీపము

**గుణము**

ధర్మభూతజ్ఞానము

కాంతి

భగవంతుని కళ్యాణగుణములు

| | |
|---|---|
| జ్ఞానము | సర్వవస్తువులను సాక్షాత్కరించుట |
| శక్తి | అఘటితఘటనా సామర్ధ్యము |
| బలము | ధరింపగల్గుట |
| ఐశ్వర్యము | నియమింప గల్గుట |
| వీర్యము | వికారమును చెందకుండుట |
| తేజస్సు | ఇతరులుని తిరస్కరింపగల్గుట |
| సౌశీల్యము | గొప్పవారు తక్కువవారితో బాగుగాకలసియుండుట |
| వాత్సల్యము | దోషములందును గుణబుద్ధి లేదా దోషములను చూడకుండు స్వభావము |
| మార్ధవము | ఆశ్రితులును విడిచియుండలేకపోవుట |
| ఆర్జవము | త్రికరణముల వ్యాపారమొక్కవిషముగనుండుట |
| సౌహార్ధము | తనయునుకిని జూచుకొనకయే పరుని రక్షణమునందాసక్తుడగుట. |
| సామ్యము | జాతి,జ్ఞానము, నడువడి,గుణములు,వీనిని జూడకయే అందరిచేతను ఆశ్రయింపదగియుండుట |
| చాతుర్యము | ఆశ్రితుల దోషములను కప్పిపుచ్చుట |
| స్థైర్యము | ఏవ్వరిచేతను గదల్పబడ కుండుట |
| ధైర్యము | చేసిన ప్రతిజ్ఞను విడనాడ కుండుట |

| | |
|---|---|
| శౌర్యము | పరసైన్య మధ్యమున ప్రవేశింపగల సామర్ధ్యము |
| పరాక్రమము | పరబలమును నిరాకరించుట |
| దయ | తనకేమిప్రయోజనము లేకయే పరుల దుఃఖమును బోగట్ట తలంచుట/ పరులదుఃఖమును జూచి తను దుఃఖించుట |
| మాధుర్యము | ఉపాధిలేకున్నను పాలవలే స్వాదువుగా ఉండుట |
| దాతృత్వము | తనకు భక్తులయందు గల అనుగ్రహము |
| గాంభీర్యము | ఎంతపరిమితిగలదో ఎట్టిదో ఆలోచింపశక్యము కాకుండుట |
| ఔదార్యము | తానెంతయిచ్చినను యల్పమేయిచ్చితినని తృప్తిలేక యుండుట |



భగవంతునికి ప్రసన్నతకు కారణములు
భక్తి
ప్రపత్తి
మోక్షసాధనములు
కర్మయోగము
జ్ఞానయోగము
భక్తియోగము
ఆచార్యోపదేశమువలన జీవునియొక్కయు, పరమాత్మయొక్కయు యాధాత్మ్యమును దెలిసికొని తమశక్తిననుసరించి ఫలమునందాసక్తిని విడిచి నిషిద్ధములుకానట్టి నిత్యనైమిత్తికకామ్యకర్మల ఆచరించుట
దేవతార్చన, తపస్సు, తీర్థయాత్ర, దానము,యజ్ఞముమున్నగు భేదములతో బహువిధములు
ఈ కర్మయోగము జీవునయందిలి కల్మషమును బోగట్టి జ్ఞానయోగమును గలిగించి దానిద్వారముగగాని లేదా తానే సాక్షాత్తుగా గాని భక్తిని కలిగించును
కర్మయోగమువలన అంతః:కరణము నిర్మలమై తానీశ్వరశేషభూతుండును జ్ఞానముతో బ్రకృతినియుక్తమగు అత్మయొక్క చింతనము
ఇది సాక్షాత్తుగా భక్తికి ఉపయోగించును
ఇది సాక్షాత్ సాధనము కాదు
యమ , నియమ, ఆసన, ప్రాణాయామము, ధారణ, ధ్యాన, ప్రత్యాహార, సమాధి అనబడు ఎనిమిది అంగముల గలదియై నూనెధారవలె నెడతెగనిస్మృతి సముదాయము
యమ
అహింస
సత్యము
ఆస్తేయము
బ్రహ్మచర్యము
అపరిగ్రహము
నియమ
శౌచము
సంతోషము
తపస్సు
స్వాధ్యాయము
ఈశ్వర ప్రణిధానము
ఆసన
స్థిరమగు సుఖకర మగు పద్మాస నాదులు
ప్రాణాయామము
శ్వాసప్రశ్వాసము ను బంధించుట
ప్రత్యాహారము
ఇంద్రియములను తమతమ విషయములునుండి మరలించుట
ధారణ
ధ్యేయమునందు మనస్సును నిలుపబెట్టుట
ధ్యానము
ధ్యేయమునందు జ్ఞానమును నిరంతరముగా నుత్పన్నముగావిం చుట
సమాధి
ధ్యేయమునందు మనస్సును ఏకాగ్రముకావించుట



భక్తియోగ –సాధనములు (7)
వివేక
విమోక
అభ్యాస
క్రియ
కళ్యాణ
అనవసాద
అనుద్ధర్షము
✓ దోషశూన్యమగు ఆహారమువలన శరీరశోధనము
✓ కామమునకు వశము కాకుండుట
✓ మరల మరల ధ్యానమునకాలంబన మగు భగద్విగ్రహము పరిశీలించుట
✓ యధాశక్తిగా పంచమహాయ జ్ఞానదులను ఆచరించుట
✓ సత్యము
✓ ఆర్జవము
✓ దయ
✓ దైన్యము లేకుండుట
✓ అతి సంతోషము బొందకుండుట
ఆహార దోషములు (తినరాదు)
జాతి దోషము (ఉల్లి)
ఆశ్రయ దోషము (పతితులుమున్నగు వారియొద్దనున్నప దార్థము)
నిమిత్త దోషములు (శునకము ముట్టినది/ఎంగిలి)
భక్తి
✓ భక్తి దర్శనాసమానాకారమయి అంతిమజ్ఞాన పర్యంతము ఆచరింపదగియుండును
✓ ధ్యానగోచరుండగు భగవంతుడు దర్శింపబడుచున్నట్లు మనస్సుకు సాక్షాత్కరింపటయే దర్శనాకారాత్వము
✓ శరీర అవసానమంతవరకు భక్తి ఆచరింపవలయును
✓ వేదనము, ధ్యానము, ఉపాసనము మున్నగు శబ్దములచే వ్యవహరింపబడును
భక్తి
పరభక్తి
పరజ్ఞానము
పరమభక్తి
సాక్షాత్కారఅభినివేశము
సాక్షాత్కారము
అనుభవాభినివేశము
సాధనభక్తి (సాధనములవలన) (భగవద్భక్తియే సాధనము అను బుద్ధి)
సాధ్యభక్తి (భగవంతుని కృపవలన)/భగవానుడే ఉపాయము (పరాంకుశ/నాధమునులకు కలిగియుండెను)
క్రమవృద్ధి

**ప్రపత్తి ( న్యాసవిద్య)**

**(అంగములు)**

- ఆనుకుల్య సంకల్పము
- ప్రాతికూల్య వర్జనము
- రక్షించునని విశ్వాశము
- గోప్తృత్వవరణము
- ఆత్మనిక్షేపకార్పణ్యము

**ప్రపత్తి ( శరణాగతి/న్యాసము)**

- ✓ ప్రపత్తి జ్ఞానవిశేషరూపము
- ✓ ఇది యి శరీరావసానమునే మోక్షమిచ్చును
- ✓ ఒక్కసారియే ఇది ఆచరింపదగినది
- ✓ ప్రపత్తి ప్రారబ్ధకర్మలనుకూడ నశింపచేయును , సాధనభక్తి ప్రారబ్ధేతర పాపములను మాత్రమే నశింపచేయును

**భక్తి (విద్య) రూపములు**

- ✓ అంతరక్షి విద్య
- ✓ అంతరాదిత్య విద్య
- ✓ దహర విద్య
- ✓ భూమవిద్య
- ✓ సద్విద్య
- ✓ మధువిద్య
- ✓ ఉపకోసలవిద్య
- ✓ శాండిల్యవిద్య
- ✓ ఉద్గీథవిద్య
- ✓ పురుషవిద్య
- ✓ ప్రతర్దనవిద్య
- ✓ వైశ్వానర విద్య